ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :127 మంగళవారం మార్చి 3 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# పౌరుల భద్రతకు ప్రాధాన్యం...

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు: భారత ఆందోళన, దౌత్య చురుకుదనం
- ఇజ్రాయెల్‌తో నేరుగా మోదీ సంభాషణ
- భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ అత్యవసర భేటీ







న్యూఢిల్లీ, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): ఇరాన్‌తో కొనసాగుతున్న ఘర్షణల నేపథ్యంలో ఇజ్రాయెల్అమెరికా చర్యల కారణంగా పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడి తాజా పరిణామాలపై చర్చించారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వం దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టంచేశారు. ఈ సందర్భంగా యుద్ధ వాతావరణంలో పౌరుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ కోరినట్లు తెలిసింది. ఇరాన్‌తో కొనసాగుతున్న ఘర్షణలను సాధ్యమైనంత త్వరగా ముగించాల్సిన అవసరాన్ని కూడా ఆయన పునరుద్ఘాటించారు. శాంతి మార్గమే శాశ్వత పరిష్కారమని, ఉద్రిక్తతలు మరింత విస్తరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని ప్రధాని తన సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా వెల్లడిస్తూ, పౌరుల రక్షణే ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఇదిలాఉంటే, ఆదివారం రాత్రి దేశ భద్రతా వ్యవహారాలపై అత్యున్నత స్థాయి కమిటీ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిణామాలు, వాటి ప్రభావం భారత దేశ ప్రయోజనాలపై ఎలా ఉంటుందనే అంశాలపై సమగ్రంగా చర్చించారు. వ్యూహాత్మక, రక్షణ, విదేశాంగ పరమైన కోణాల్లో సమీక్ష నిర్వహించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణల ప్రభావం చమురు సరఫరాలు, అక్కడ ఉన్న భారతీయుల భద్రత, వాణిజ్య మార్గాలపై పడే అవకాశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని తెలుస్తోంది. అవసరమైతే తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖలకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. ప్రాంతంలో శాంతి స్థాపన కోసం భారత్ దౌత్యపరంగా చురుకైన పాత్ర పోషిస్తుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- వికారాబాద్ వేదికగా సీఎం రేవంత్ పిలుపు
- ప్రజా జీవితంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నానని వ్యాఖ్య
- దేశ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ బలపడాలన్న సందేశం





వికారాబాద్, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీను దేశ ప్రధాని పీఠంపై చూడడమే తమ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వికారాబాద్‌లో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. దేశం ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వాటిని సమర్థంగా ఎదుర్కొనే నాయకత్వం అవసరమని రేవంత్ పేర్కొన్నారు. ఆ బాధ్యతను నిర్వర్తించగల సామర్థ్యం రాహుల్ గాంధీకి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ప్రయోజనాల కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, ప్రజల సమస్యలను ఎత్తిచూపాలని సూచించారు. ప్రజా జీవితంలో తాను ఎప్పుడూ పైరవీలు చేయలేదని రేవంత్ స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై గళం విప్పినందుకు తనపై అనేక కేసులు నమోదయ్యాయని గుర్తుచేసుకున్నారు. ఆదివారం కూడా కోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. గత 19 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో జడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. పార్టీ పదవులు నిర్వహిస్తూ, ఎమ్మెల్యేగా అనుభవం సంతరించుకున్నానని వివరించారు. తనపై పరువు నష్టం దావాలు, కేసులు పెట్టినా వెనక్కి తగ్గలేదని రేవంత్ అన్నారు. దేశ సమస్యలపై రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఐదేళ్ల కృషి ఫలితంగానే రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా నిలిచారని చెప్పారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలంటే రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.

## మార్షల్ ఆర్ట్స్‌తో రాజకీయ సందేశం



- డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరంలో రాహుల్ ప్రత్యేక క్లాస్
- అహంకారం విడిచిపెట్టి పార్టీ కోసం పనిచేయాలన్న పిలుపు
- దేశ, అంతర్జాతీయ రాజకీయాలపై ఘాటైన వ్యాఖ్యలు

వికారాబాద్, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం వికారాబాద్ అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సాధారణ రాజకీయ ప్రసంగంతో కాకుండా మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జియు జిట్సు మార్షల్ ఆర్ట్‌లోని క్రమశిక్షణ, ధైర్యం, సమతుల్యత వంటి అంశాలను వివరించిన రాహుల్ గాంధీ, నాయకత్వానికి శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా

2

## పోలీసుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి



- ఐదు డీఏలు, మూడు సరెండర్లు పెండింగ్
- టీఏలు, ఎరియర్స్ చెల్లింపులపై డిమాండ్
- కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలోని పోలీసు సిబ్బందికి సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. రెండు సంవత్సరాలుగా కానిస్టేబుల్ నుంచి ఎస్సై స్థాయి వరకు పోలీసులకు ఐదు డీఏలు, మూడు సరెండర్లు, టీఏలు మరియు ఎరియర్స్ విడుదల కాలేదని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది కుటుంబాలు, పిల్లల చదువుల కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో ముందుండే సిబ్బందికి రావాల్సిన బకాయిలను ఆలస్యం చేయడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏఎస్సై, ఎస్సై, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌ల పక్షాన పెండింగ్ బకాయిలన్నింటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పాడి కౌశిక్ రెడ్డి సూచించారు.

## ఇందిరమ్మ చీరల కొత్త నమూనాల సమీక్ష

- మహిళా శక్తి యూనిఫాం చీరల డిజైన్ల పరిశీలన
- రాబోయే ఆర్థిక సంవత్సరానికి పంపిణీ ప్రణాళిక
- కోటి మంది మహిళలకు కోటి చీరలు



హైదరాబాద్, మార్చి 2 (మన ప్రజాప్రతినిధి): రాబోయే ఆర్థిక సంవ త్సరంలో పంపిణీ చేయనున్న ఇందిరమ్మ మహిళా శక్తి యూనిఫాం చీరల కొత్త నమూనాలను మంత్రి సీతక్క మరియు సెర్ప్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి దివ్య దేవరాజన్ సమీక్షించారు. చీరల డిజైన్లు, నాణ్యత, రంగుల ఎంపికపై అధికారులతో కలిసి చర్చించారు. మహిళల అభిరుచులకు అనుగుణంగా ఉండేలా నమూనాలను రూపొందించాలని సూచించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని, సమయానికి పంపిణీ జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో తెలం గాణలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ఈ పథకం తోడ్పడుతుందని మంత్రి పేర్కొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్‌తో రాజకీయ సందేశం

మొదటి పేజీ తరువాయి మానసిక స్థైర్యం కూడా అవసరమని చెప్పారు. మార్షల్ ఆర్ట్స్‌లోని నియమాలను వ్యక్తిగత జీవితం, రాజకీయ జీవనంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విలువలు, రాజ్యాంగ పరిరక్షణపై కూడా ఆయన విస్తృతంగా పాఠాలు చెప్పారు. నాయకులు తమ అహంకారాన్ని పక్కన పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. వ్యక్తిగత ఈగోల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. డీసీసీ అధ్యక్షులు తమ ప్రాంతాల్లో కొత్త నాయకత్వాన్ని తయారు చేయాలని, పనిచేస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ఆదేశించారు.దేశ రాజకీయ పరిస్థితులపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు. పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని, ఇరాన్ వెనుక చైనా, రష్యా ఉన్నాయని వ్యాఖ్యానించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ విషయంలో ప్రధాని మోదీ పూర్తిగా లొంగిపోయారని ఆరోపించారు. దేశంలో పెరుగుతున్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మరింత చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. శిక్షణా తరగతులు ముగిసిన అనంతరం రాహుల్ గాంధీ వికారాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శంషాబాద్ చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీకి బయలుదేరనున్నారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరం పార్టీ పునర్వ్యవస్థీకరణలో కీలక అడుగుగా కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి.



# ఐటీ కారిడార్‌లో రూ.600 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

-గంధంగూడలో 6.30 ఎకరాల ప్రభుత్వ భూమి రక్షణ

-సీవరేజ్ శుద్ధి కేంద్రం కోసం కేటాయించిన స్థలం

-ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు




రంగారెడ్డి, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): ఐటీ కారిడార్‌కు ఆనుకుని గంధంగూడలో ఉన్న 6.30 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు రక్షించారు. ఈ భూమి విలువ సుమారు రూ.600 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం గంధంగూడ సర్వే నంబర్ 86/పి పరిధిలోని ఈ భూమిని ప్రభుత్వం జలమండలికి కేటాయించింది. అయితే ఆ స్థలంలో కొంతకాలంగా వివిధ పేర్లతో ఆక్రమణలు జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. కొందరు షెడ్డులు నిర్మించి భూమిని కబ్జా చేసినట్లు సమాచారం. జలమండలి నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇది సీవరేజ్ శుద్ధి కేంద్రం ఏర్పాటు కోసం కేటాయించిన భూమి అని నిర్ధారించారు. అక్రమంగా నిర్మించిన షెడ్డులను తొలగించి, మొత్తం 6.30 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలమని స్పష్టం చేస్తూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో హైడ్రా చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# గుంటూరు కలెక్టరేట్‌లో వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

-ఇంటి ఆక్రమణ ఆరోపణలతో పెట్రోల్ పోసుకుని ఆందోళన

-ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆవేదన

-అప్రమత్తమైన స్థానికులు, పోలీసులు అడ్డుకట్ట



గుంటూరు, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): గుంటూరు కలెక్టరేట్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తన ఇంటిని అక్రమంగా ఆక్రమించారంటూ వృద్ధుడు దాసరి పాపయ్య పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం కలకలం రేపింది. ఘటనాస్థలంలో ఉన్న స్థానికులు, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి అతని చేతిలోని పెట్రోల్ సీసాను లాక్కొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఫిరంగిపురం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పాపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, న్యాయం కావాలని కలెక్టరేట్‌కు వచ్చానని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ దశకు వచ్చానని వృద్ధుడు ఆరోపించారు. ఘటనతో కలెక్టరేట్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు పాపయ్యను ప్రశాంతంగా మాట్లాడించి అదుపులోకి తీసుకున్నారు. అతని ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఆత్మహత్యాయత్నం వంటి చర్యలకు దిగకుండా సమస్యలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు



# 'తెలుగునాడు' వ్యాఖ్యలపై దుమారం

-గరికపాటి వ్యాఖ్యలతో చర్చనీయాంశం

-పేరు మార్పు అవసరం లేదన్న కమలానంద భారతి

-ఆంధ్రప్రదేశ్ పేరుపై సెంటిమెంట్ ప్రస్తావన





అమరావతి, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌ను 'తెలుగునాడు'గా మార్చాలని ప్రవచనకర్త గరికపాటి నర‌సింహ రావు చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో చర్చనీ యాంశమయ్యాయి. తెలుగు ప్రజల బతుకులు మారాలంటే రాష్ట్రానికి తెలుగుదనం ప్రతిబింబించే పేరు అవసరమని, గతంలో ఎన్టీఆర్ కూడా తెలుగునాడు కోసం ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అనే పేరులో తెలుగుదనం కనిపించడంలేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పేరు మార్చాల్సిన అవసరం లేదని, ప్రజల విశ్వాసాలు, సెంటిమెంట్లను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి సూచనలు చేయడం సరైంది కాదన్నారు. 'నాడు' అనే పదం తమిళ భాషకు చెందినదికాదా? ఆంధ్ర, ప్రదేశ్ రెండు సంస్కృత పదాలేనని ఆమె వివరించారు.రామాయణ కాలం నుంచే 'ఆంధ్ర' అనే పేరు ఉందని, పేరు మార్పుతో ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాదని అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదాన్ని ముందుకు తెచ్చినా, పార్టీకి 'తెలుగుదేశం' అని పేరు పెట్టారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయవద్దని గరికపాటికి సూచించారు. మా ప్రాంతం, మా జీవన విధానం ఎలా ఉండాలో మాకు తెలుసని, బయట ప్రాంతాల్లో ఉండి సలహాలు ఇవ్వడం అవసరం లేదని కమలానంద భారతి అన్నారు. తాము ఆంధ్రప్రదేశ్ ప్రజలుగానే కొనసాగుతామని స్పష్టం చేశారు. ఈ వివాదం రాష్ట్ర రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చకు దారితీసింది.

# దుబాయ్‌లో చిక్కుకున్న తుమ్మల నాగేశ్వరరావు

-యుద్ధ వాతావరణంతో విమానాశ్రయం మూసివేత

-కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లి అక్కడే నిలిచిపోయిన మంత్రి

-సురక్షితంగానే ఉన్నానని తుమ్మల స్పందన



హైదరాబాద్, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): పశ్చిమాసియాలో అనూహ్యంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. తన కుటుంబ సభ్యుల్లో ఒకరు అనారోగ్యానికి గురి కావడంతో వారిని పరామర్శించేందుకు ఐదు రోజుల క్రితమే దుబాయ్ వెళ్లిన ఆయన, ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా స్వదేశానికి తిరిగి రావలేకపోతున్నారు. ఇరాన్ క్షిపణి దాడుల లక్ష్యాన్ని యూఏఈ, కువైట్, ఖతార్ వంటి దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, విమానాశ్రయాల వైపు మళ్లించడంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొంది. భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు సమాచారం. అన్ని విమాన సర్వీసులను రద్దు చేయడంతో అక్కడి జనజీవనం తీవ్ర ప్రభావానికి లోనైంది విమానాల రాకపోకలు నిలిచిపోవడంతో తుమ్మల నాగేశ్వరరావు తన కుటుంబంతో కలిసి అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆయన సురక్షితంగానే ఉన్నప్పటికీ, విమానాశ్రయ అధికారులు అనుమతి ఇచ్చే వరకు భారత్‌కు తిరిగి రావడం సాధ్యం కాదని తెలుస్తోంది. విమాన సర్వీసులు పునఃప్రారంభమైన వెంటనే హైదరాబాద్‌కు బయల్దేరుతానని ఆయన తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు ప్రజల భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పరిస్థితులను ప్రభుత్వం నిశితంగా గమనిస్తున్నట్లు సమాచారం.

# బాచుపల్లిలో విద్యార్థినిపై దారుణం...

-మత్తుమందు ఇచ్చి లైంగిక దాడి ఆరోపణలు

-డార్క్ వెబ్ ద్వారా చాక్లెట్లు, మాత్రలు పంపినట్టు ఫిర్యాదు

-ఆత్మహత్యాయత్నంతో వెలుగులోకి ఘటన



హైదరాబాద్, మార్చి 2 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్ నగరంలోని బాచుపల్లిలో ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిందన్న ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఆశిష్ అనే విద్యార్థి మత్తుమందు కలిపిన చాక్లెట్లు, మాత్రలు ఇచ్చి కాలేజీ మరియు హోటళ్లలో దాడులకు పాల్పడినట్లు బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత ఏడాదిగా ఏఎన్‌సీ అనే డార్క్ వెబ్ వేదిక ద్వారా తన కూతురికి చాక్లెట్లు, టాబ్లెట్లు పంపించి మాయమాటలతో వేధింపులకు గురిచేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆశిష్‌తో పాటు అతని స్నేహితుడు ప్రవీణ్ కూడా వరుసగా లైంగిక దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. తాను చెప్పినట్టు చేయకపోతే న్యూడ్ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించాడని బాధితురాలి తల్లి ఆరోపించారు. ఈ విషయంపై కాలేజీ సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన రాలేదని పేర్కొన్నారు.శనివారం విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలికి అవసరమైన వైద్య, మానసిక సహాయం అందిస్తున్నట్లు సమాచారం. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు

# బచ్చన్నపేట మోడల్ స్కూల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే...

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం, బచ్చన్నపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,సోమవారం రోజున తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పాఠశాల వంటగదిని,పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ ఫెరోజ్,గంగం సతీష్ రెడ్డి,ఈదులకంటి ప్రతాపరెడ్డి,జూకంటి కిష్టయ్య,గ్రామ యువకులు,పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు ఉన్నారు.



# మద్యం మత్తులో డ్రైవింగ్‌కు బ్రేక్ దౌల్తాబాద్ పోలీసుల కఠిన చర్యలు

(మనప్రజాప్రతినిధి//మార్చి 2):దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్.ఐ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన వారిని ఈ రోజు గజ్వేల్ కోర్టులో హాజరు పరచగా, గౌరవ న్యాయస్థానం వారికి ఒక్క రోజు సాధారణ జైలు శిక్ష విధించినట్లు పోలీసులు వెల్లడించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉండి ప్రజల ప్రాణాలకు ముప్పు కలుగుతుందని ఎస్.ఐ అరుణ్ కుమార్ హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా :ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ (ఇంఛార్జి) చంద్రావతి లతో కలిసి అదనపుకలెక్టరు(153) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (53) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలనిసంబంధితఅధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ మెంబెర్ లకూ శిక్షణ కార్యక్రమం



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 2,:తెలంగాణలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డుసభ్యులకు ఫిబ్రవరి 2026 చివరి నాటికి మండల కేంద్రాల్లో శిక్షణ తరగతులు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం నాడు ఎంపీడీవో సమావేశ మందిరంలో రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు, ఎంపీడీఓ చిన్నారెడ్డి, ఆధ్వర్యంలో రెండవ విడుత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లకు 2018 పంచాయతీరాజ్ చట్టం, విధులు, గ్రామ అభివృద్ధి, నిధుల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లు బి ప్రశాంత్, పి బాలకృష్ణ, ఆర్ సంగమేశ్వర్, సి హెచ్ నవీన్ అవగాహనా కల్పించారు

# ఉపాధి హామీ,పనులు ప్రారంభం



మన ప్రజాప్రతిని కొండపాక మండల్:మార్పడగ గ్రామం లో సోమవారం రోజు గ్రామ సర్పంచ్ ఆకారం బాలరాజ్ , గ్రామ పాలకవర్గశీ సభ్యులు,పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్ , టెకీనికల్ అసిస్టెంట్ ఉపాధి హామీ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో భాగంగా రోడ్డు విస్తరణ పనూలు ప్రారంభించి,కార్యక్రమం లో ఉపాధి హామీ కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక లో సైన్స్ దినోత్సవం వేడుకలు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర కొండపాక లో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు డ్రాయింగ్ పరీక్ష ,క్విజ్ పోటీలు ,శాస్త్రవేత్తల గురించి పరిచయం, సైన్స్ లో వివిధ రంగాల్లో సాధించిన విజయాలు అంశాలపై వ్యాసరచన పోటీ ,ఉపన్యాస పోటీ, మొదలైన సైన్స్ సంబంధిత పోటీలు నిర్వహించ బడ్డాయి .తర్వాత విద్యార్థులు లోకాస్ట్ నో మెటీరియల్తో తయారుచేసిన సైన్స్ ప్రయోగాల మేళ అద్భుతంగా నిర్వహించబడింది .పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీలత, అవారి అశోక్ , మరియు సైన్స్ ఉపాధ్యాయులు వై రవీందర్ రెడ్డి పి బాలకిషన్ వివిధ కేటగిరీల శాఖలను ప్రారంభించారు. విద్యార్థులు వారు స్వంతంగా సైన్స్ ఉపాధ్యాయుల గైడెన్స్ తో తయారుచేసిన విద్యార్థుల చేత తయారు చేయబడిన సైన్స్ ప్రయోగాలను చక్కగా ప్రదర్శించారు. ప్రదర్శన వివరాలను విద్యార్థుల ద్వారా తెలుసుకొని వారిని గ్రామ పెద్దలు, విద్యావేత్తలు, ఇతర ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ప్రయోగాలలో ఉత్తమమైన ప్రదర్శనలకు సీనియర్ మరియు జూనియర్ విభాగంలో విజేతలను ప్రకటించి కార్యక్రమ చివరన ప్రోత్సాహక బహుమతులను అందజేయడమైనది . అలాగే సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్ని పోటీలలో విద్యార్థులకు చక్కటి బహుమతులు అందజేయబడ్డాయి ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు , సీనియర్ విద్యావేత్తలు మరియు చెకుముకి సంస్థ రాష్ట్ర బాధ్యులు కర్కా మహేందర్ రెడ్డి, ఇతర విద్యావేత్తలు పాల్గొని ఉపాధ్యాయులను ,విద్యార్థులను అభినందించారు. వారు భవిష్యత్తులో ఉత్తమ శాస్త్రవేత్తలుగా తయారై మన భారతదేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

# దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నలుగురు ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖమ్మం దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు.కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి. మల్లేశ్వరి, పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా, సోషల్ వెల్ఫేర్ శాఖలో వంటమనిషిగా పనిచేసిన పి. అంజమ్మ, వైద్య, ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కొణిజర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర రావు సర్వే నెంబర్ 82, 83 లో తమ భూమి ఉందని, సర్వే నెంబర్ 81లో ఉన్న తమ భూమిని సబ్ స్టేషన్ కోసం కేటాయించగా హైకోర్టు కేసు పెండింగ్ ఉండటంతో ఆ స్థలం నుంచి మార్చడం జరిగిందని, ప్రస్తుతం మున్సిపాలిటీ వారు అదే స్థలంలో ఎటు వంటి సర్వేలు చేపట్టకూడదని హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ డంపింగ్ యార్డ్ కు కేటాయించారని, దీనిని సరిచేసి తమ పేరు మీద పట్టా పాస్ పుస్తకాల జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామం పెద్దతండకు చెందిన గిరిజనులు గత ప్రభుత్వం సర్వే నెంబర్ 663 నందు తమకు ఆరు ఎకరాల స్థలం కేటాయించిందని, అందులో నుంచి మా గ్రామస్తులకు బంజారా భవన్, సేవాలాల్ మందిరం కొరకు స్థలం కేటాచింతకాని మండలం పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రియ అనంతసాగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181 లో వ్యవసాయ భూమి ఉందని, సర్వే నెంబర్ 182 లో ఉన్న మరో ఎకరం భూమి కూడా తాము వారసత్వంగా సాగు చేసుకుంటున్నా మని, తమ పట్టా పాస్ పుస్తకంలో ఆ భూమి వివరాలు కూడా నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేయాలి..





మనప్రజాప్రతినిధి// మల్కాజ్గిరి జిల్లా :ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 13వ విడత అన్నదాన కార్యక్రమం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సరం కానుకగా రైతు భరోసా నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, మరోసారి సంక్రాంతి కానుకగా రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని చెప్పారని, మూడోసారి పురపాలక ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేస్తామని చెప్పిన హామీలన్నీ బుట్ట దాఖలు అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడి సాయం కోసం ఇచ్చే రైతు భరోసాను సమయానికి రాకపోవడంతో రైతులు అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చి సాగు చేస్తున్నారని తెలిపారు. దీనివలన రైతులు అప్పులపాలై ప్రాణాల మీదికి తెచ్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను ఏడవ తారీకు లోపు విడుదల చేయాలని లేనియెడల ప్రజా సంఘాలు రైతు సంఘాల తో కలిసి ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో దావత్ అరుణ్ కుమార్,, అంబాల విష్ణు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హయం లోనే తిరుమలగిరి అభివృద్ధి



మనప్రజాప్రతినిధి //తిరుమలగిరి తిరుమలగిరి మండల కేంద్రంలోని తాను శాసన సభ్యునిగా గెలిచిన రెండున్నర సంవత్సరాలు కాలంలోనే తిరుమలగిరి మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ బైక్ రాలితో వెళుతూ తెలంగాణ చౌరస్తా వద్ద జరిగిన సభలో ఆయన కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించారు గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ పార్టీ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిపోవడం కాకుండా భూదందాలు ఇసుక, బియ్యం మాఫియా,ప్రశ్నించిన వారి పై పై దాడులు లాంటి కార్యక్రమాల మూలంగానే ఆ పార్టీ శాసనసభఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిందని అన్నారు తాను తెలంగాణ ఉద్యమంలో ఎంతో కృషి చేశానని అందుకే ప్రజలు తనపై నమ్మకంతో 50 వేల పై చిలుకు ఓట్లతో గెలిపించారని అన్నారు గత 30 సంవత్సరాలుగా తిరుమలగిరి కేంద్రంలో ప్రభుత్వ కళాశాల కోసం విద్యార్థులు యువకులు ఎంతో ఉద్యమించినప్పటికీ ఆనాటి పాలకులు పట్టించుకోలేదని అన్నారు తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తిరుమల గిరి కి జూనియర్ కళాశాల మంజూరు చేయాలని విన్నవించగా అందుకు స్పందించి వెంటనే మంజూరు చేశారని అన్నారు కళాశాల ప్రారంభోత్సవం పాటు కళాశాల భవనానికి ఐదు కోట్ల రూపాయలను మంజూరి చేశానని చెప్పారు అలాగే మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్ల నిధులను ముఖ్యమంత్రిచే మంజూరు చేయించాన ని చెప్పారు అలాగే తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయించి శంకుస్థాపన చేయించానని చెప్పారు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అన్నారు గత ప్రభుత్వం దళిత బంధు పేరుతో దళితుల నోట్లో మన్ను కొట్టి దళారులు బాగుపడ్డారని అని చెప్పారు తాను త్వరలో జరగబోయే శాసనసభలో దళిత బంధు అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విన్నవిస్తానని ఆయన చెప్పారు దళిత బందు అక్రమార్కులు తగిన మూల్యం చెల్లించక తప్పదని చెప్పారు దళితుల నోరు కొట్టిన ఎంతటి వారినైనా వదిలిపెట్టే సమస్య లేదని ఆయన హెచ్చరించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు నాయకులు సైనికుల వలె కృషి చేయాలని కోరారు అలాగే ఆయా వార్డులకు ఇన్చార్జిలను ప్రకటించారు ఇందిరమ్మ ఇల్లు , సిఎంఆర్ చెక్కులు , సిసి రోడ్లు గాని ఏ లాంటి అభివృద్ధి కార్యక్రమాలు కావాలన్నా వార్డు ఇన్చార్జిలు చెప్పిన ప్రకారమే మంజూరు చేయిస్తానని అన్నారు ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రాహ్మ రథం పట్టాలని కోరారు, అనంతరం కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ని విజయం సాధించిన కేసిడి కవిత వెంకటరెడ్డి, తిరుమణి యాదగిరి, చిలుక వెన్నెల, కన్నెబోయిన మల్లయ్య, బత్తుల శ్రీనివాస్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరీ జనార్ధన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్ దుంపల కృష్ణారెడ్డి మూల అశోక్ రెడ్డి మూల రవీందర్ రెడ్డి పేరాల వీరేష్ పత్తే పురం సుధాకర్, సర్పంచులు రామోజీ నాయక్, బిచ్చు నాయక్, ప్రేమ్ ప్రసాద్ నాయక్ , చిరంజీవి, బెట్టెం జ్ఞానేశ్వరి బానోతు రోజా లక్ష్మణ్ నాయక్ రాములు నాయక్ నాయక్ సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కొమురవెల్లి మల్లన్న నిత్యన్న ప్రసాదానికి విరాళం

మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గ కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద వితరణశాలలో రాజ పోషకులుగా హైదరాబాద్ రామంతపూర్ కు చెందిన వెంకట రామకృష్ణ & అనురాధ దంపతులు (100116)ఒక లక్ష నూటపదహారు రూపాయలు చెల్లించి సభ్యత్వం( రసీదు) తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం స్వామివారి ప్రసాదం వారికి అందించారు.ఈ సందర్భంగా ఆలయ ఏ ఈ ఓ లు,బుద్ధి శ్రీనివాస్ యాదవ్,మరియు రావుల సుదర్శన్ గౌడ్,ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,ముఖ్య అర్చకులు పడుగన్న గారి ఆంజనేయులు, ఉన్నారు.




# అరవై సంవత్సరాలుగా సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలి



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి మండలం, రసులాబాద్ గ్రామంలోని 257 సర్వేనెంబర్ భూధన్ భూమి 13.7 గుంటల భూమి కలదు ఈ భూమి సుమారు అరవై సంవత్సరాల నుండి రైతులు సాగు చేసుకుంటున్నారు.ఈ నంబర్లో ఉన గ్రామ ప్రజలందరూ కలిసి అప్పుడున్న ఎమ్మార్వో కి పట్టాలి ఇవ్వమని కోరడం జరిగింది.ఈ రసులాబాద్ గ్రామం నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ కావున గ్రామ అభివృద్ధి పనులకు భూమి లేనందున భూధాన్ సర్వే నెంబర్లో257 భూమిలో ఉన్న గ్రామ ప్రజలందరూ అభివృద్ధికి రెండు ఎకరాల భూమి ఇస్తే మీకు మిగిలిన భూమికి పట్టాలి ఇస్తామని అప్పుడున్న కలెక్టర్,తెలియజేయడం జరిగింది.వారి మాట ప్రకారం గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు 2.7 గుంటల భూమిని కామ అభివృద్ధి పనులకు ఇవ్వడం జరిగింది కానీ అప్పటి నుండి ఇప్పటివరకు భూమి ఇచ్చిన ప్రజలకు పట్టాలు రాలేదు ఇప్పుడు కొంతమంది రైతులు గ్రామపంచాయతీకి ఇచ్చిన భూమిని తిరిగి తీసుకుంటున్నారు కావున గ్రామపంచాయతీ పాలకవర్గం ఈరోజు ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దయచేసి 257 భూదాన్ సర్వేనెంబర్ గల రైతులకు గతంలో చేసిన సర్వే ప్రకారం వారికి పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగింది.మరియు గ్రామ పంచాయతీకి ఇచ్చిన రెండెకరాల ఏడు గంటల భూమిని గ్రామపంచాయతీకి పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ సుదర్శన్,మాజీ సర్పంచ్ స్వామి గౌడ్,వార్డు సభ్యులు బహదూర్,మల్లేశం, పరశురాములు, మంజుల, లక్ష్మి,కిరణ్, వెంకటేశం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కౌలు రైతుకు భరోసా ఏదీ

మనప్రజాప్రతినిధి//మార్చి03:కౌలు రైతు సంఘం జిల్లా మహాసభలు సరుబుజ్జిలి మండలంలో అధ్యక్షులు వెలమల రమణ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన కౌలు రైతులు బతుకులు మారడం లేదని అన్నారు కూటమి ప్రభుత్వం కౌలు రైతులు అన్నదాత సుఖీభవ 20000 రూపాయలు ఇస్తామని బో యజమాని తో సంబంధం లేకుండా ఎఏతీ కార్డులు ఇస్తామని ఎన్నికల హామీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలల దాటిన అమలు చేయలేదని విమర్శించారు జిల్లాలో 30% మంది కౌలు రైతులు ఉన్న వారి సంక్షేమం కోసం పట్టించుకోలేదని అన్నారు వ్యవసాయంలో వస్తున్న మార్పులు అన్ని రకాల పంటలు కౌలు రైతు దే ప్రధాని పాత్ర అని అన్నారు ప్రజల్లో అన్ని

# హై కోర్టు తీర్పును అమలు చేయాలి

## -నిజమైన ఉద్యమకారులకు న్యాయం చేయాలి ప్రభుత్వం జీ ఓ వెంటనే విడుదల చేయాలి
## -టీయూ జేఏసీ పాత కమిటీ రద్దు.. కొత్త కమిటీ చైర్మన్ గా కోతి మాధవి



మనప్రజాప్రతినిధి //తిరుమలగిరి మండల కేంద్రంలోనితెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని హై కోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ కోతి మాధవి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్రకమిటీ సమావేశం కొత్తపేటలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఇంతకుముందు ఉన్న రాష్ట్ర కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. టీయూ జేఏసీ చైర్మన్ గా కోతి మాధవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కే రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా గుండమల్ల శ్రీనివాస్, ఏలూరి బాబన్న , సాదం రాజన్న , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డోలక్ యాదగిరి, సాయి బాబు, భైరబోయిన వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులుగా ఎ శంకర్, ఎండి రహమాన్ అలీ, ఉదర శ్రీనివాస్, ఉప్పల్ శ్రీనన్న, ముదుపు నర్సన్న , సహాయ కార్యదర్శులుగా విష్ణు, షేక్ చాంద్ పాషా, బుచ్చన్న, లింగంపల్లి మురళి ఎన్నికయ్యారు. టీయూజేఏసీ సాంస్కృతిక విభాగం ఇంచార్జ్ గా విష్ణును ఎన్నుకున్నారు. చైర్మన్ కోతి మాధవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన కళాకారులు, విద్యార్థులు, కార్మికులు , రైతులకు ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ 250 గజాల ఫ్లాటు రూ. 25000 వేతనం ఇవ్వాలని కోరారు. ఈ నెల 10 మిలియన్ మార్చ్ డే ను అన్ని జిల్లాల్లో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఎస్ సి ఎస్టీ రాష్ట్ర కమిషన్ చేర్మెన్ రేసులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె సుధాకర్



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి మండల్.:తెలంగాణ ఎస్ సి ఎస్టీ రాష్ట్ర కమిషన్ చేర్మెన్ రేసులో ఉన్న అక్బర్ పేట భూంపల్లి మండల్ రామేశ్వరం పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె సుధాకర్.(లెజెండ్)సుధాకర్ గతంలో చేసిన ముఖ్య మైన పనులు1.గ్రేటర్ హైదరాబాద్ సింగరేణి కాలనీ కాంగ్రెస్ పార్టీ లోకల్ లీడర్ 2. గ్రేటర్ హైదరాబాద్ సైదాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైసింగ్ సెక్రటరీ 3.కాంగ్రెస్ పార్టీ రెబెల్ యాకుతపుర నియోజక వర్గ MLA నామినేషన్ పర్సన్ 4..గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ 5.సైదాబాద్ డివిజన్లో సింగరేణి కాలనీ వెల్ఫేర్ అస్సోసియేషన్ ప్రెసిడెంట్ ఆ తరువాత 6.నా స్వంత స్వగ్రామంలో దుబ్బాక నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బి. ఫారంతో ఎంపీటీసీ బరిలో కాంటెస్టెడ్ పర్సన్ 7.మళ్ళీ గ్రేటర్ హైదరాబాద్ లో రాజ సెల్ IS సదన్ డివిజన్ ప్రెసిడెంట్ 8.నా స్వంత స్వగ్రామం మరియు నా ప్రాపర్లో రెండు సార్లు గ్రామ సర్పంచ్ బరిలో నిలవడం నేను మూడు సార్లు అవకాశం ఇచ్చిన నన్ను గుర్తిన్క పోవడం నా చిన్న తప్పిద్దం. నేను చాలా మందికి నా హయాంలో చాలా సేవలు చేసాను ప్రజలకు పోలీస్ స్టేషనలలో కేసుల విషయంలో పరిష్కారం గానివ్వండి ప్రజలకు ఎల్లా వేళల మంచినీటి సదుపాయం గాని స్ట్రీట్ లైట్స్ స్థంబాలు సదుపాయం గాని డ్రైనేజి సేవరాజ్ సిస్టమ్ గానివ్వండి చదువుకునే విద్యార్థులకు హాస్టల్స్ లో సీట్ల కేటాయింపు గానివ్వండి వారికి ఎటువంటి లోటు గానివ్వకుండా సదుపాయం ఎవరికైనా పని లేని వారికి ప్రైవేట్లోనో గవర్నమెంట్ లోనో పని కల్పించడం సీసీ రోడ్ల మరమ్మాత్తు గానివ్వండి పని చేయించడం భూ తాగాదాలు పరిష్కరించడం ఎవ్వరికి ఎటువంటి సరఫికెట్ అవసరమైన వారికి అందుబాటులో ఉండి ఇప్పించడం గవర్నమెంట్ ఏదైనా సరే ప్రజలకు అందుబాటులో వుండే విధంగా పని చేయించడం ఇంకా ఎన్నో మరి ఎన్నెన్నో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసాను ఇంకా మరెన్నో చేస్తాను. నాకు ఒక్క అవకాశామిస్తే. గ్రేటర్ హైదరాబాద్ లోనే చేసాడు కదా ఇక్కడ ఏమి చేస్తాడు. అని అపోహ పడొద్దు. పని చేసేవాడు ఎక్కడైనా చేస్తాడు.

# జనగామ అభివృద్ధే లక్ష్యం ప్రజా సేవే ధ్యేయం!

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, జనగామ జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝూను సోమవారం జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే,కలెక్టర్ తో పలు అభివృద్ధి పనులు, సమస్యలపై భేటీ అయ్యారు.ఈ భేటీకి జనగామ మున్సిపాలిటీ పరిధిలోని నూతన కౌన్సిలర్లు,పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే పల్లా,ప్రతి కౌన్సిలర్ను కలెక్టర్కు వ్యక్తిగతంగా పరిచ యం చేస్తూ,వారి వార్డు పరిధిలో ఉన్న ముఖ్య సమస్యలను వివరించారు.ప్రజలతో నిత్యం మమేకమై పనిచేస్తున్న ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.జనగామ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ను కోరారు.సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్,వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.పట్టణ ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రాధా న్యంగా తీసుకుని త్వరిత గతిన పరిష్కరించేందుకు పరిపాలన యంత్రాంగం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాట్లాడుతూ.. జనగామ మున్సిపాలిటీని అందమైన,పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరి ష్కారంలో ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ,స్పందించి మాట్లాడారు..ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తనను సంప్రదించాలని ప్రజా ప్రతిని ధులకు సూచించారు. ప్రభుత్వం,పరిపాలన సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి లక్ష్యాలను సులభంగా సాధించవ చ్చని అన్నారు.జనగామ పట్టణ సుందరీకరణకు,మౌలిక వసతుల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





# కౌలు రైతుకు భరోసా ఏదీ




మనప్రజాప్రతినిధి//మార్చి03:కౌలు రైతు సంఘం జిల్లా మహాసభలు సరుబుజ్జిలి మండలంలో అధ్యక్షులు వెలమల రమణ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన కౌలు రైతులు బతుకులు మారడం లేదని అన్నారు కూటమి ప్రభుత్వం కౌలు రైతులు అన్నదాత సుఖీభవ 20000 రూపాయలు ఇస్తామని బో యజమాని తో సంబంధం లేకుండా ఎఐతీ కార్డులు ఇస్తామని ఎన్నికల హామీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలల దాటిన అమలు చేయలేదని విమర్శించారు జిల్లాలో 30% మంది కౌలు రైతులు ఉన్న వారి సంక్షేమం కోసం పట్టించుకోలేదని అన్నారు వ్యవసాయంలో వస్తున్న మార్పులు అన్ని రకాల పంటలు కౌలు రైతు దే ప్రధాని పాత్ర అని అన్నారు ప్రజల్లో అన్ని రకాలు పంటలు పండించే ప్రజలందరకు అందిస్తున్న వారు కౌలు రైతులతో ప్రధానుపాత్ర ఇంత కీలకమైన వారు సంక్షేమ గురించి పట్టించుకోవడంలేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే మోహన్ రావు మాట్లాడారు రైతులు రెట్టూపాదయం ఇస్తామన్న ఎవరికి ఏర్పారంగా మాట్లాడుతున్నారు అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ బట్టి వస్తుంది అన్నారు కార్యదర్శి పోలాకి తిరునాధరావు మాట్లాడుతూ దీనిపై 9 మండలాల నుండి వచ్చిన రైతులు నూ మాట్లాడారు భూ యాజమాని సంతకం సంబంధం లేకుండా కెసిఆర్ కార్డులు ఇవ్వాలని అన్నదాత సుఖీభవ ఇవ్వాలని స్కూల్లో ఫైనాన్స్ రుణాలు ఇవ్వాలని పేదలు సాగు చేస్తున్న భూములను పట్టాలు ఇవ్వాలని బలవంతు భూసేకరణ ఆపాలని తీర్మానం చేశారు అనంతరం జిల్లా హామీతో పదిమంది ఏర్పడినది అధ్యక్షులు ఎన్ షణ్ముఖరావు కార్యదర్శిగా వి రమణ కే వాసు ఏ భాస్కరరావు బంగారు రాజు శ్రీను గోవింద ఇతరులు ఎన్నికయ్యారు

# హోలీ పండుగ



మనప్రజాప్రతినిధి//మేడ్చెల్ జిల్లా : పోచారం స్వర్ణగిరి కాలనీలో హోలీ పండుగ సంధర్బంగా కామ దహన కార్యక్రమం కాలనీ అధ్యక్షులు కోల లక్ష్మణ్ గౌడ్, గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సెకరేటరీ వై యెస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుధాకిషోర్, గౌరవ అధ్యక్షులు స్వామిదాస్, సత్యనారాయణ, మరియు కాలనీ మహిళలు కాలనీ వాసులంతా పాల్గొని కామ దహన కార్యక్రమాన్నీ పూర్తి చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఉద్యోగ విరమణ పొందిన వారు వి. చంద్రశేఖర రావు (ఎస్సై )యం. రామ్ లింగారెడ్డి (ఎస్సై )జీ. డానియల్ ప్రభుదాస్ (ఎస్సై )ఈ కార్యక్రమంలో ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

# సహజసిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు జరుపుకోవాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుహోలీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాలి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలిపుతూ హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా,పరస్పర గౌరవం తో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు హోలీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని,హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు.ఇతరులకు ఇబ్బం దులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం,నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు.ప్రార్థనా మందిరాలు,ప్రజా ప్రదేశాలు,రహ దారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని,చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో,సురక్షితంగా హోలీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# మహిళలు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 02 మార్చ్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ ఘనంగా నిర్వహించారు.ఈ సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ మహిళలు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు మార్గదర్శకులని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించి, ప్రతి అర్హుడికి వాటి లబ్ధి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కుట్టు యంత్ర శిక్షణ, పశుపోషణ, చిన్నతరహా వ్యాపారాలు, ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు, ఉపాధి హామీ పనులు వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ప్రతి మహిళ కనీసం ఒక ఉపాధి మార్గాన్ని ఎంచుకుని ఆదాయం పెంపొందించుకోవాలని కోరారు.గ్రామసభలో తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యా మరియు ఆరోగ్య సదుపాయాల మెరుగుదలపై విస్తృత చర్చ జరిగింది. మహిళలు తమ సమస్యలను, సూచనలను ధైర్యంగా వెల్లడిస్తూ గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శశికళ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, జిపిఓ కవిత, ఏఎన్ఎం సుహాసిని, ఎస్‌జిహెచ్ ఆడిట్ సీఆర్పీ మౌనిక, ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత, రేగుల కార్తీక్, ఎర్రోజు దీపిక, మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, రాకం సుమన్, కొట్టే ప్రమీల, అంతటి శ్రీకాంత్, కునబోయిన ఎల్లవ్వ, కునబోయిన రఘు, మహిళ సంఘాల నాయకులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో రోల్లవారిగూడెం గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు.ఈ శిబిరాన్ని సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ బంగారు స్వాతి నిర్వహించారు .గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బానోతు విజయ తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి ,హాస్పిటల్ మేనేజ్మెంట్ బృందం క్లబ్ జిల్లా చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ సభ్యులు కర్రీ సూర్యనారాయణరెడ్డి,గంధం శావయ్య,గుండ్రెడ్డి కార్తీక్ రెడ్డి ,మరియు బారి గిరిబాబు ,శివారెడ్డి నాగునాయక్,మల్గిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,గ్రామపంచాయతి సిబ్బంది,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇరాన్‌పై దాడిని ఖండించండి



నేరేడుచర్ల (మన ప్రజాప్రతిని దినపత్రిక) ఇరాన్ ప్రజలపైన, ఆ దేశ సుప్రీం ఖమేనీ నివాస భవనంపై దాడిచేసి, హత్య చేయడం, పాఠశాలలపై బాంబులు వేసి పిల్లల్ని చంపడం సామ్రాజ్యవాద దురహం కారానికి పరాకాష్ట అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఈ దాడులు ఇరాన్ దేశ సార్వభౌ మాధికారాన్ని, ఐక్యరాజ్య సమితి నిబంధనావళిని, అన్ని అంతర్జాతీయ ఒప్పందాలనూ దారుణంగా ఉల్లంఘించడమేనని తెలిపారు. ఈ దాడులను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల వెనిజులా అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను సొంత నివాసం నుండే కిడ్నాప్ చేసి అమెరికాలో నిర్బంధించారని పేర్కొన్నారు.వెనిజులా ఆయిల్ వనరులపై ఆధిపత్యం తమదేనని ట్రంప్ ప్రకటించడం ద్వారా తన అసలు స్వరూపం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే క్యూబాపై కూడా అమెరికా పలు బెదిరింపులకు పాల్పడుతోందని ఆగ్రహించారు. గాజాపై దాడులు చేసి నరమేధం సృష్టించిన ఇజ్రాయెల్, శాంతి ఒప్పందం కుదిరిందని ప్రకటించాక కూడా గాజాపై దాడులు ఆపలేదని పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడి అసలు లక్ష్యం గల్ఫ్‌లో ఉన్న సహజ వనరులన్నింటినీ స్వాధీనం చేసుకోవడమేనని వెల్లడించారు. అమెరికన్ సామ్రాజ్యవాదం చేసిన దురాగతాల ఫలితంగానే ఉగ్రవాద సంస్థలు పుట్టాయని, నేడు వాటిని సాకుగా చూపి వివిధ దేశాలపై దాడులు చేస్తున్నదని తెలిపారు. ఆయా దేశాల వనరులను కాపాడుకునేందుకు తమకు తోచిన రీతిలో పోరాడుతున్న ప్రభుత్వాలను అమెరికా బలవంతంగా లొంగదీసుకుంటున్నదని పేర్కొన్నారు. 2003లో ఇరాక్ చేతిలో రసాయన ఆయుధాలున్నాయని ఆరోపించి, ఆ దేశంపై దాడిచేసి, సద్దాం హుస్సేన్‌ను చంపిన అమెరికా, ఇప్పుడు ఇరాన్‌పై తిరిగి అదే తరహా దాడికి పూనుకుందని తెలిపారు. పశ్చిమాసియాలో అమెరికా వందలాది సైనిక స్థావరాలు నెలకొల్పి, తమకు నిరంతర ప్రమాదాన్ని సృష్టించడాన్ని ఇరాన్ వ్యతిరేకిస్తోందని పేర్కొన్నారు. అనేక దశాబ్దాలుగా ఇరాన్‌లో తమ అనుకూల, తొత్తు ప్రభుత్వాన్ని నెలకొల్పుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని వివరించారు. తమకు లొంగని కారణంగానే ఇరాన్‌పై ఈ దాడులకు ప్రస్తుతం పూనుకున్నారని వెల్లడించారు. ఇటీవల ఇజ్రాయెల్‌లో పర్యటించిన భారత ప్రధాని మోడీ నరహంతక ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటించడం ద్వారా గతంలో మన ప్రభుత్వాలు పాలస్తీనాకు మద్దతుగా నిలిచిన వైఖరి నుండి 360 డిగ్రీలు వెనుదిరిగారని తెలిపారు. మోడీ పర్యటన ముగిసిన 2 రోజుల్లోనే ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. ఇరాన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ భారత ప్రభుత్వం ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# గుర్తు తెలియుని వ్యక్తి మృతదేహం లభ్యం




చేగుంట మార్చ్ 02:చేగుంట మండలం పొలంపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయింది, దీంతో చేగుంట మండలంలో కలకలం రేపింది.. పోలంపల్లి సర్పంచ్ రాజ్యలక్ష్మితెలిపిన వివరాలుప్రకారం . గ్రామ శివారులోని రోడ్డు పక్కనఒక మగ వ్యక్తి ( 35)మృతి దేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు . చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభిం చారు,మృతుడు ఎవరు అనేది తెలియాల్సి ఉంది

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా తెలంగాణ అడ్డా నూతన కాలమాన పట్టిక ఆవిష్కరణ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా :ప్రజల గొంతుకగా నిలిచిన తెలంగాణ అడ్డా పత్రిక మందకృష్ణ మాదిగ ప్రశంసలు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా కాలమాన పట్టిక విడుదల ప్రజల సమస్యలపై పోరాడే పత్రికగా తెలంగాణ అడ్డా మందకృష్ణ మాదిగ అభినందనలుసబ్ ఎడిటర్ దీమ మహేందర్ సేవలను కొనియాడిన మందకృష్ణ మాదిగతెలంగాణ అడ్డా తెలుగు దిన పత్రిక సంస్థ 2026 సంవత్సర నూతన కాలమాన పట్టికను ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. పత్రిక ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ అడ్డా దినపత్రిక ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తూ సమాజంలో విశ్వసనీయతను సంపాదించిందని ప్రశంసించారు. బలహీన వర్గాల సమస్యలు, గ్రామీణ ప్రజల కష్టాలు, సామాజిక అన్యాయాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ పత్రిక ప్రజల గొంతుకగా నిలుస్తోందని అన్నారు. ప్రజల పక్షాన నిలబడే ధైర్యవంతమైన జర్నలిజం అవసరమని, ఆ దిశగా తెలంగాణ అడ్డా దినపత్రిక చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొన్నారు.సబ్ ఎడిటర్ దీమ మహేందర్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ప్రజల తరఫున అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటి త్వరిత పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. జర్నలిజం విలువలను కాపాడుతూ సమాజానికి సేవ చేయడం ప్రశంసనీయమని అన్నారు.మందకృష్ణ మాదిగ తన ప్రసంగంలో సామాజిక న్యాయం కోసం ఎంఆర్పీఎస్ ద్వారా కొనసాగుతున్న ఉద్యమాన్ని కూడా ప్రస్తావించారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం తన పోరాటం కొనసాగుతుందని, సమాన హక్కులు సాధించే వరకు వెనుకడుగు వేయబోనని స్పష్టం చేశారు. యువత సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాట్లాడుతూ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పత్రిక ద్వారా ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి చేరి పరిష్కారం పొందుతున్నాయని అన్నారు. పలువురు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పత్రిక సిబ్బంది, అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అతిథులకు నూతన కాలమాన పట్టికలను పంపిణీ చేశారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం



సదాశివపేట మార్చి 2 (మనప్రజాప్రతినిధి): సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిని విజయలక్ష్మి పర్యవేక్షణలో సంగారెడ్డి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సదాశివపేట మండలం అంకెనపల్లి గ్రామంలో కళా ప్రదర్శన నిర్వహించారు. చదువు యొక్క ప్రాముఖ్యత, డ్రగ్స్, మూఢనమ్మకాల నిర్మూలన, పచ్చదనం పరిశుభ్రత వంటి తదితర అంశాలపై కళా ప్రదర్శన అవగాహన కల్పించారు. యువత విద్యార్థులు గంజాయి డ్రగ్స్ వంటి ద్రవ్యాలకు అలవాటు పడకూడదని పాటల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థుల కదలికలపై తల్లిదండ్రుల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చదువు వలన సమాజంలో మంచి గుర్తింపు హోదా గౌరవం లభిస్తాయని వివరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చాలని అప్పుడే అనారోగ్య సమస్యలకు గురి కాకుండా ఉంటారని తెలియజేశారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని సూచించారు. బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలని, స్వచ్ఛ అంకెనపల్లిగా మార్చాలని, పరిశుభ్రత బహిరంగ మలవిసర్జన చేయకూడదని పాటల ద్వారా కోరారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ హెపటైటిస్ వంటి జబ్బులు రాకుండా ఉండాలంటే గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చడం వల్ల సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ పరిశుభ్రత పాటించడంలో సహకరించాలని, అందరూ సహకరిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అందరం కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జ్యోతి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అవినాష్, సంగమేష్, నాగన్న గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. సాంస్కృతిక సారథి కళాకారులు ఎ. సునీల్ కుమార్, డి. రమేష్, ఎస్. మల్లేష్, జి. బిక్షపతి, ఎన్. రవిందర్, పి. సంధ్య పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామ సర్పంచ్ పెరబోయిన కళ్యాణి,తండ్రి నీల కేశయ్య,ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ రోజు పల్లా రాజేశ్వర్ రెడ్డి,గోపాల్ నగర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం నింపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం



సదాశివపేట, మార్చి 2( మన ప్రజా ప్రతినిధి) :సదాశివపేట పట్టణంలోని స్థానిక చేనేత సహకార సంఘంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పద్మశాలి కుల నలుగురు కౌన్సిలర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేట పట్టణంలో పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణం కోసం ల్యాండ్ అలాట్మెంట్ (భూమి కేటాయింపు) కల్పించేందుకు గౌరవ శ్రీ తూర్పు జగ్గారెడ్డి మరియు నిర్మల జగ్గారెడ్డి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇస్తూ, పట్టణ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి రేణుక చిరంజీవి రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.అదే విధంగా, ఇండ్ల స్థలాలు లేని పద్మశాలి పేదలకు ప్రభుత్వ పరంగా ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ అంజమ్మ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు శ్రీమతి బిట్ల నికిత ప్రేమ్ , శ్రీమతి ప్రియాంక పవన్ , శ్రీ ఫణి క్రిష్ణ , శ్రీమతి నాగుల మణెమ్మ విజయ్ హాజరై తమ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిలుగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు సత్యనారాయణ , రాష్ట్ర యువజన అధ్యక్షుడు గంధమల్లె రాజు , ఈ కార్యక్రమ సభాధ్యక్షులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీ మునిపల్లి విశ్వనాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ నక్క ప్రభాకర్ , మార్కండేయ మందిరం చైర్మన్ లడ్డు (వెంకన్న) , కుల సంఘం పెద్దలు గున్నాల సత్యం, చిలువేరి వెంకన్న, సిద్దాపురం రాములు, యెన్నం మల్లేశం, నాగారం గోపాల్, పోల సిద్దిరాములు, మాణిక్యం, జి.క్రిష్ణ, కొంగరి ప్రభు, నాగారం పెంటన్న, మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పద్మశాలి సంఘ అభివృద్ధికి మరియు పేదల సంక్షేమానికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిధులు విరాళం అందించినందుకు మరియు హామీలు ఇచ్చినందుకు వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి కి కృతజ్ఞతలు తెలిపారు.

# వీర బైరాన్ పల్లి గా పేరు మార్చాలని ఎమ్మెల్యేకు వినతి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,ధూళిమిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామాన్ని వీర బైరాన్ పల్లి గ్రామంగా అధికారికంగా పేరు మార్చాలని కోరుతూ సోమవారం జనగామ ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ బర్మ రాజ మల్లయ్య వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజ మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బైరాన్పల్లి గ్రామానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.గ్రామంలో రజాకారుల దాడిలో నూట పంతొమ్మిది మందికి పైగా అమరులైనట్లు తెలిపారు.అమరుల త్యాగాలకు గుర్తుగా గ్రామాన్ని వీరభైరాంపల్లిగా పేరు మార్చుతూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలన్నారు.ఈ అంశాన్ని ఎమ్మెల్యే శాసనసభ దృష్టికి తీసుకువచ్చి పేరు మార్చేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రెడ్డి సానుకూలంగా స్పందించి వీరా బైరాన్ పల్లి గ్రామంగా అధికారికంగా పేరు మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పోతిరెడ్డిపల్లి గ్రామములో సీసీటీవీ కెమెరాస్ ను ప్రారంభించిన సిద్ధిపేట అడిషనల్ డీసీపీ సిహెచ్. కుశాల్కర్

**-శాంతి భద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అడిషనల్ డీసీపీ.కుశాల్కర్**

**-గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా సర్పంచ్ మేడబోయిన కుమార్**



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ భద్రత కోసం సర్పంచ్ మేడ బోయిన కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రారంభించిన సిద్దిపేట అడిషనల్ డీసీపీ సిహెచ్.కుశాల్కర్.ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ.బానోత్.రమేష్,ఎస్సై అపూర్వ రెడ్డి,పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మెడబోయిన కుమార్,ఉపసర్పంచ్, పోలోజు రాజబాబు,వార్డ్ మెంబర్లు,పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ కుశాల్కర్ మాట్లాడుతూ గ్రామ రక్షణ కోసం సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది సీసీ కెమెరాలు ప్రారంభించడం సంతోషంగా ఉన్నదని ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అసాంఘిక కార్యక్రమాలు,దొంగతనాలు, చాలావరకు కంట్రోల్ అవుతాయని,అలాగే గ్రామం పూర్తి రక్షణలో ఉంటుందని అన్నారు.ముఖ్యంగా మహిళల రక్షణ కోసం కూడా ఉపయోగపడతాయని, అలాగే ఏదైనా కేసులలో ఇన్వెస్టిగేషన్ కి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు.పోతిరెడ్డి పల్లె గ్రామంలో లాగే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని గ్రామ భద్రతను కాపాడుకోవాలని అన్నారు.అలాగే ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్,ని మరియు పాలక వర్గాన్ని,గ్రామస్తుల్ని అడిషనల్ డీసీపీ అభినందించారు.సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ నేను సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలోపలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అలాగే గ్రామ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినదని,ఇక ముందు కూడా గ్రామ అభివృద్ధి కోసం ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లు,మరియు గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈరోజు సీసీ కెమెరాలు ప్రారంభోత్సవానికి వచ్చిన అడిషనల్ డీసీపీ కుశాల్కర్ మరియు సిఐ,ఎస్ఐ లకు మా గ్రామము తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,పోలోజు రాజబాబు,వార్డు మెంబర్లు,పంచాయతీ సిబ్బంది,మహిళలు, యువకులు, గ్రామస్తులు,పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేపీసీ క్యాలెండర్ ప్రారంభోత్సవం



మనప్రజాప్రతినిధి// హైదరాబాద్:రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి గారి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది దమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రజా ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఐఎఫ్ ఎమ్ ఐఎస్ ఆర్థిక శాఖ నిర్వహించే పోర్టల్ని తీసుకువచ్చి నకిలీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎవరు అసలు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎవరు అనే విధానానికి స్వస్తి పలికి ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసి అసలైన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం క్యాబినెట్ మంత్రులు ముఖ్యమంత్రి గారు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసే విధంగా ప్రణాళికలు రచించాము భవిష్యత్తులో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు ఉండబోవు అని మంత్రి గారు సూచనప్రాయంగా తెలియజేయడం జరిగింది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రమాద బీమా వర్తింపజేయాలి నగదు రహిత చికిత్స విధానాన్ని కూడా పట్టింపజేయాలి అని మంత్రి గారి దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో పలుమార్లు మంత్రులతో చర్చించడం జరిగిందని వారు చెప్పడం జరిగింది. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాపాడుకుంటామని మాది ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వమని వారు గంట పదంగా చెప్పడం జరిగింది కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేపీసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేపీసీ వైస్ ప్రెసిడెంట్ పోన్నమల్ల యాదగిరి, రాష్ట్ర జేపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ కైరకొండ బిక్షపతి ,పోతుల రాజమల్లు శివంది రాజు ఇతర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది